క్లుప్తంగా

వృద్ధుడికి ట్రై సైకిల్ పంపిణీ



ట్రైసైకిల్ అందజేస్తున్న జగన్మోహనరావు

శ్రీకాకుళం కల్చరల్ : నగరానికి చెందిన నిరుపేద వృద్ధుడు ముద్దాడ సూర్యనారాయణకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మూడు చక్రాల సైకిల్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ నడవలేని స్థితిలో భిక్షాటన చేస్తున్న సూర్యనారాయణ స్థితిని చూసి స్పందించి ట్రైసైకిల్ అందజేసినట్లు తెలిపారు. వైద్యసేవలు అందించి ప్రతి నెలా ఉచితంగా మందులు అందిస్తామని పేర్కొన్నారు. కొన్న పాపారావు వృద్ధుడికి అవసరమైన దుస్తులు అందించారు. కార్యక్రమంలో నిక్కు అప్పన్న, ఉమాశంకర్, పవన్, ఆయిషా బేగం, మదీనా పాల్గొన్నారు.

రాజేశ్వరికి నట శిఖామణి అవార్డు



అవార్డు అందుకుంటున్న రాజేశ్వరి

శ్రీకాకుళం కల్చరల్: పట్టణానికి చెందిన రంగస్థల కళాకారిణి కేతిరెడ్డి రాజేశ్వరికి కాకినాడకు చెందిన కర్రి రంగారావు స్మారక నాటకోత్సవం సందర్భంగా ఆదివారం నట శిఖామణి పురస్కారం ప్రదానం చేశారు. కాకినాడలోని సీతారామరాజు స్మారక కళావేదికలో జరిగిన కార్యక్రమంలో అవార్డుతో పాటుగా పారితోషకం అందించారు. రాజేశ్వరిని శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య సభ్యులు ఎల్.రామలింగస్వామి, చిట్టి వెంకటరావు, పన్నాల నర్సింహమూర్తి, రామచంద్రదేవ్, శ్యామ్, పొట్నూరు వెంకటరావు అభినందించారు.

సీఎం జగన్‌తోనే ఎస్సీల సంక్షేమం



ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా ఎస్సీ సెల్ నాయకులు

గార : ఎస్సీ, ఎస్టీలు సామాజికమైన అభివృద్ధి చెందాలన్నదే వైఎస్సార్ సీపీ సంకల్పమని, మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం సతివాడలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలను ద్వేషించిన చంద్రబాబును ఎందుకు నమ్మాలని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ఏర్పడితే దళితవాడలను పంచాయతీలుగా చేయడంతో పాటు అనేక నామినేటెడ్ పదవులు వస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాళ్ల నారాయణమూర్తి, ఎంపీటీసీ పాదిలాపు శ్రీరాములు, పెదలాపు రాజేశ్వరరావు, విజిలెన్స్ మానిటరింగ్ సెల్ సభ్యుడు కంఠ వేణు, యజ్జల గురుమూర్తి, చింతల గడ్డెయ్య, బొమ్మలా వేణు, దాసరి సన్యాసి, సతివాడ రాజు పాల్గొన్నారు.


గ్రంథాలయానికి ఫ్యాన్ల వితరణ



ఫ్యాన్లు అందజేస్తున్న నాగరాజు

శ్రీకాకుళం అర్బన్: బలగ శాఖా గ్రంథాలయంలో చదివి పంచాయతీ సెక్రటరీగా ఉద్యోగం పొందిన లండ నాగరాజు తన తండ్రి జ్ఞాపకార్థం రూ.6,800 విలువైన నాలుగు సీలింగ్ ఫ్యాన్లను లైబ్రేరియన్ పి.ఉగ్రసేనుకి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయ అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది కె.అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా హోమ్ ఓటింగ్



ఎచ్చెర్లలో తన ఇంట్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధుడు

రణస్థలం/ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజకవర్గంలో 85 ఏళ్లు దాటిన, అధిక శాతం ఉన్న దివ్యాంగత్వం ఉన్న వారికి హోమ్ ఓటింగ్ ప్రక్రియ అధికారుల పర్యవేక్షణలో సోమవారం ప్రశాంతగా జరిగిందని ఎచ్చెర్ల ఎన్నికల రిటరి్నంగ్ అధికారి ఎస్.వి.లక్ష్మణమూర్తి తెలిపారు. ఓటింగ్ విధానం వీడియో చిత్రీకరణ మధ్య జరిగిందని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా వృద్ధులు 53 మంది, దివ్యాంగులు 25 మంది ఓటు హాక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు.

సిరికాకుళం

ఎనిమిది నియోజకవర్గాలకు వైద్యానికి, విద్యకు, రాజకీయానికి కేంద్ర బిందువు. జిల్లాను ముందుండి నడిపించే మహత్తర శక్తి శ్రీకాకుళం. సామాజికంగా, ఆర్థికంగా ఎంతో కీలకమైన ప్రాంతం. సాధారణ శ్రీకాకుళం నుంచి స్మార్ట్ శ్రీకాకుళంగా మెల్లగా రూపాంతరం చెందడాన్ని అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు. ఒక్కొక్కటిగా వస్తున్న ఆస్పత్రులు, మెరుగవుతున్న వసతులతో శ్రీకాకుళం జిల్లాకు దిక్సూచిగా ఎదుగుతోంది.



శ్రీకాకుళం రిమ్స్



- అభివృద్ధి పథంలో శ్రీకాకుళం నియోజకవర్గం
- నాడు వైఎస్సార్.. నేడు వైఎస్ జగన్ చొరవతో ప్రగతి
- కోట్లాది రూపాయలతో పనుల నిర్వహణ



ప్రత్యేకతలు..

- శ్రీకాకుళం నియోజకవర్గం పరిధిలో అరసవల్లి సూర్యనారాయణ దేవాలయానికి ప్రపంచంలోనే గుర్తింపు ఉంది.
- గార మండలం శ్రీకూర్మంలో ప్రపంచంలోనే ఏకైన కూర్మనాథ దేవాలయం ఉంది. ఇదే మండలంలోని శాలిహుండంలో చారిత్రక బౌద్ధారామాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.
- కళింగపట్నంలో ముస్లింలు, హిందువులు పూజించే మదీనా బాబా దర్గా ఉంది.

నియోజకవర్గ శ్రీకాకుళం ముఖ చిత్రం

శ్రీకాకుళం: జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం నియోజకవర్గం రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎంతో కీలకమైనది. ఉద్యమాలకు పురిటిగడ్డగా పేరుగాంచిన జిల్లాలో ఈ ప్రాంతం దశాబ్దాలుగా వెనకబడిన ప్రాంతంగా మిగిలిపోయింది. స్వాతంత్ర్యానంతరం ఎంతోమంది పాలకులు వచ్చినా నియోజకవర్గం అంతగా అభివృద్ధి చెందలేదు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో శ్రీకాకుళం నియోజకవర్గంలో అభివృద్ధి ఊపందుకుంది. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతో నియోజకవర్గం ప్రగతి పథంలో పయనించింది. వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయి. ముఖ్యంగా రిమ్స్ ఆస్పత్రి అనేక మంది పేదలకు ఆపద్బాంధవిగా నిలుస్తోంది.

నియోజకవర్గ స్వరూపం..

1952లో శ్రీకాకుళం నియోజకవర్గం ఏర్పాటైంది. శ్రీకాకుళం నగరపాలక సంస్థ, శ్రీకాకుళం రూరల్, గార మండలాలు నియోజకవర్గంలో భాగంగా ఉన్నాయి. 20 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి, 25 కిలోమీటర్ల మేర సముద్ర తీరం విస్తరించి ఉంది. నగరాన్ని ఆనుకుని వెళ్తున్న నాగావళి నదీ ఎంతోమందికి నీటి అవసరాలు తీరుస్తోంది. బ్రిటీష్ పాలనలో ఈ ప్రాంతాన్ని సిక్కాకోల్‌గా పిలిచేవారు. కాలక్రమేణా చిక్కోలు, సిక్కోలు పేర్లు కూడా ప్రాచుర్యంలోకి వచ్చాయి.

రాజకీయ పోరు..

శ్రీకాకుళం నియోజకవర్గం మొట్టమొదటి ఎమ్మెల్యేలుగా కావలి నారాయణ (కేఎల్‌పీ పార్టీ), కె.ఎ.నాయుడు (కేఎల్‌పీ పార్టీ) 1952లో ద్విసభ్య నియోజకవర్గం ప్రాతిపదికన ప్రాతినిధ్యం వహించారు. 2019లో వైఎస్సార్ సీపీ తరఫున ధర్మాన ప్రసాదరావు ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రివర్గంలో కొలువు సాధించారు. శ్రీకాకుళం నియోజకవర్గానికి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఉంది. 1962లో కాంగ్రెస్ పార్టీ నుంచి అంధవరపు తవిటయ్య గెలుపొందాక తరువాత 42 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం లేకుండా పోయింది. 2004లో పీసీసీ అధ్యక్షుడిగా దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలో జరిగిన ఎన్నికల్లో శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి ధర్మాన ప్రసాదరావు ఎన్నికయ్యారు. అప్పట్లో నరసన్నపేట ఎమ్మెల్యేగా ఉన్న ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం వలస వచ్చి పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2009లో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ధర్మాన ప్రసాదరావు గెలుపొందారు. వైఎస్సార్ మరణానంతరం టీడీపీ గెలుపొందగా.. 2019లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ సీపీ నుంచి పోటీ చేసిన ధర్మాన ప్రసాదరావు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

వైఎస్సార్ సీపీ హయాంలో..

- రూ.70 కోట్లతో రిమ్స్ ఆస్పత్రి, వైద్య కళాశాల అభివృద్ధి
- రూ.313.57 కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ పథకాల ద్వారా రూ.1207 కోట్ల లబ్ధి

ఓటర్ల వివరాలు			
జనాభా 3,10,000 పైగా	పురుషులు 1,35,301 మంది	మహిళలు 1,37,928 మంది	
ఓటర్లు 2,73,260	ఇతరులు: 31 మంది		



మేలు చేసిన వారిని మర్చిపోవద్దు



ఎచ్చెర్ల క్యాంపస్:డి.మత్స్యలేశంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్

- వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్

ఎచ్చెర్ల క్యాంపస్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల మేలు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం, బడివానిపేట, బుడగుట్లపాలెం, కుప్పిలి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ చంద్రబాబు చెబుతున్న అబద్ధాలను నమ్మవద్దని కోరారు. 2014 నుంచి 2019 వరకు పాలన ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. డ్వాక్రా రుణమాఫీ, రైతుల రుణమాఫీ వంటి హామీలు గాలికొదిలేశారన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో 23 మంది ఎమ్మెల్యేలకే పరిమితమైనట్లు చెప్పారు. మరోసారి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలను ప్రజలు చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, రాష్ట్ర ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బల్లాడ హేమమాలినీ రెడ్డి, నాయకులు సనపల నారాయణరావు, బల్లాడ జనార్దనరెడ్డి, ఎన్ని ధనుంజయ, మూగి శ్రీరాములు, నక్క కృష్ణమూర్తి, చోడిపల్లి వలసమ్మ, కారి తాతారావు, మారుపల్లి రాజు, అంబటి రాంబాబు, మద్దు లక్ష్మణరావు, బల్లాడ హిందుమతి, బల్లాడ వెంకట అప్పారావు, మూగి ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సతీమణి శ్రీదేవి, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సతీమణి పరిమళ కోరారు. సోమవారం లావేరు మండలం చిన్నయ్యపేట, గుంటుకుపేట, పెద్దరావుపల్లి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఎచ్చెర్ల క్యాంపస్:డి.మత్స్యలేశంలో ప్రచారానికి హాజరైన గ్రామస్తులు



ఎచ్చెర్ల క్యాంపస్:బడివానిపేటలో గ్రామస్తులతో మమేకమైన ఎమ్మెల్యే కిరణ్

జి.సిగడాం: ఎమ్మెల్యే అభ్యర్థి కిరణ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పేడాడ శ్రీరామమూర్తి, దవళపేట సర్పంచ్ వడిశ మహేశ్వరరావు కోరారు. సోమవారం దవళపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ పేడాడ శ్యామలరావు, పేడాడ కృష్ణంరాజు, కంచరాన రమణారావు, ఉపసర్పంచ్ పేడాడ శ్రీనివాసరావు, పేడాడ నారాయణరావు, సూరన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: గుంటుకుపేటలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న గొర్లె పరిమళ



జి.సిగడాం: ధవళపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

సుపరిపాలన అందిస్తాం



మాట్లాడుతున్న బొమ్మాళి తిరుపతిరావు

శ్రీకాకుళం అర్బన్: తాము అధికారంలోకి వస్తే సుపరిపాలన అందిస్తామని పిరమిడ్ పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బొమ్మాళి తిరుపతిరావు అన్నారు. సోమవారం శ్రీకాకుళంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వవ్యాప్త పిరమిడ్ ధ్యాన కేంద్రాల వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పత్రీజీ దివ్య స్ఫూర్తితో సరికొత్త రాజకీయ వ్యవస్థను స్థాపిస్తామన్నారు. సమావేశంలో శ్రీకాకుళం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కారి లక్ష్మణ, నరసన్నపేట అభ్యర్థి మైలపల్లి జగదీష్, ఆమదాలవలస అభ్యర్థి ముద్దాడ మధుసూదనరావు, ఎచ్చెర్ల అభ్యర్థి కోనేటి నీలాచలం పాల్గొన్నారు.

నక్కవీధిలో అన్నదానం

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక నక్కవీధిలోని ఉమాజఠలేశ్వరస్వామి దేవాలయం వద్ద మాస శివరాత్రి సందర్భంగా సోమవారం అన్నదానం నిర్వహించారు. అర్చకులు అశ్వినీకుమార్, మహేష్ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా.. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న నాయకులు

జి.సిగడాం: మండలంలోని పాగిరి నుంచి పెంట గ్రామం వరకు రూ.కోటి 30 లక్షలతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులను పెంట గ్రామ సర్పంచ్ పున్నాన సోనియా, ఎంపీటీసీ సభ్యురాలు మక్క శ్రీలత సోమవారం పరిశీలించారు. ఎమ్మెల్యే కిరణ్ చొరవతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పున్నాన అక్కలనాయుడు, మక్క శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ యు.సత్యనారాయణ పాల్గొన్నారు.

కూటమి మేనిఫెస్టో బూటకం



గార: పూసర్లపాడులో మంత్రి ధర్మాన సమక్షంలో సీఎం జగన్ గొప్పతనాన్ని వివరిస్తున్న చిన్నారి బడద షాలిని

- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార : కూటమి పేరిట పార్టీలు విడుదల చేసిన మేనిఫెస్టో బూటకమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. సోమవారం అంబళ్లవలస, పూసర్లపాడు, కె.సైరిగాం, సుంకరిపాలెం, లంకపేట, అయ్యవారిపేట, దీపావళి, సతివాడ, నిజామాబాద్, తూలుగు, అంపోలు గ్రామాల్లో ధర్మాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు సాధ్యం కాదని చంద్రబాబుకు తెలుసని, కేవలం ప్రజలను మోసం చేసేందుకు పెట్టారని దుయ్యబట్టారు. టైటిలింగ్ యాక్ట్‌పై తప్పుడు ప్రచారం చేస్తూ లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డి భూములు తీసుకుంటున్నారని ప్రచారం చేస్తున్నారని, అసలు వైఎస్ కుటుంబం భూములు పంచే కుటుంబమని గుర్తుంచుకోవాలన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 26 లక్షల భూముల ఎకరాలు పేదలకు పంచామని, జగన్ సీఎం అయ్యాక పేదల ఇళ్ల కోసం 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసి అందించామన్నారు. వీటన్నింటినీ గమనించి మేలు చేసిన వైఎస్సార్ సీపీనే మళ్లీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ కన్వీనర్ పీస గోపి, పుల్లటి నాగేశ్వరరావు, జల్లు రాజీవ్, మార్పు పృథ్వీరాజ్, అరవల చిన్నప్పారావు, బరాటం నాగేశ్వరరావు, సర్పంచ్‌లు గొండు జయరాం, గోరు అనిత, అరవల రామారావు, అరవల కల్పన, మార్పు ఆదినారాయణ, శిమ్మ ధర్మరాజు, యాళ్ల నారాయణమూర్తి, గంగు రామారావు, కొయ్యాన నాగభూషణం, వైస్ ఎంపీపీలు అరవల రామకృష్ణ, అంధవరపు బాలకృష్ణమూర్తి, ఎంపీటీసీలు అంబటి ప్రమీల, పాదిలాపు శ్రీరాములు, కోట రామారావు, జోగి అప్పలస్వామి, ముంజేటి కృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు కోనాడ నర్సింగరావు, కోనాడ నర్సింహులు, టి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ అధికారమిచ్చేందుకు వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపిద్దామని పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రూరల్ మండలంలోని బైరి, కరజాడ గ్రామాల్లో ఉపాధి హామీ వేతనదారులను కలిశారు. టీడీపీ హామీలను నమ్మవద్దని, వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్ప దివ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గార: దీపావళిలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల భారీ రోడ్‌షో



గార: గొంటి పంచాయతీలో నవరత్నాల చీరతో మహిళ

శ్రీకాకుళం రూరల్: టీడీపీకి ఓటు అడిగే అర్హత లేదని, ఆ పార్టీ మేనిఫెస్టో అంతా బూటకమని మంత్రి ధర్మాన ప్రసాదరావు సతీమణి గజలక్ష్మి అన్నారు. వైఎస్సార్ సీపీ తరఫున మండల పరిధిలోని చింతాడ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం రూరల్: ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన సతీమణి గజలక్ష్మి

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో కౌంటర్ల వద్ద ఉద్యోగులు



ఓటుహక్కును వినియోగించుకున్న ఎస్పీ రాధిక



ఎన్నికల విధుల్లో సీఐ, ఎస్‌ఐలు

శ్రీకాకుళం క్రైమ్/శ్రీకాకుళం న్యూకాలనీ/ఎచ్చెర్ల క్యాంపస్: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొనసాగుతోంది. సోమవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలోని పోలింగ్ బూత్ వద్ద ఎస్పీ జి.ఆర్.రాధిక, పోలీసులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలీసుల బందోబస్తు, ఓటింగ్ సరళి, ఏర్పాట్లను పర్యవేక్షించి రూరల్ సీఐ లెంక సన్యాసినాయుడును పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీతో పాటు సెబ్ సీఐ ఎం.వి.గోపాలకృష్ణ, ట్రాఫిక్ సీఐ అవతారం కూడా ఓటు వేశారు. అంతకుముందు అదనపు ఎస్పీ (క్రైమ్) ఉమామహేశ్వర్రావు పోలింగ్ బూత్‌ను సందర్శించారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడో రోజు 124 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఆదివారం టీడీపీ, జనసేన, బీజేపీ ఆకతాయిలు మహిళలపై అసభ్య పదజాలు వాడటం, వాగ్వాదం చోటుచేసుకోవటంతో పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటుచేశారు. రాజకీయ పార్టీల శిబిరాలు దూరంగా ఏర్పాటు చేయించారు. ఉపాధి కల్పనాధికారి సుధ, తహశీల్దార్ లక్ష్మి పర్యవేక్షించారు.